ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం, జూన్ 29, 2026

# బస్తీలల్ల ఇంటింటికి పోలియో చుక్కలు..
# రత్న నగర్ల కాంగ్రెస్ లీడర్ల చేతులమీదగా ముచ్చట!

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూన్ 29:** ఐదేండ్ల లోపు పిల్లల కోసం మూడు రోజుల ఇంటింటి పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా జరుగుతుంది. ఇందులో భాగంగానే నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్న నగర్, సత్యా నగర్ బస్తీలల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేపీ మురలీకృష్ణ దగ్గరుండి పిల్లలకు పోలియో చుక్కలు వేయించింండ్రు. ఈ సందర్భంగా ఆయన ముచ్చటిస్తూ.. రేవంత్ అన్న ప్రజా పాలనల చదువుకు, వైద్యానికి ప్రభుత్వం గట్టి ప్రాధాన్యత ఇస్తుందని, జనం సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడుతుందని చెప్పుకొచ్చింండ్రు. ఈ పైలం ముచ్చటల కాంగ్రెస్ లీడర్లు టి. లాలయ్య గౌడ్, రాజేష్ లాల్‌తో పాటు ఆశావర్కర్లు ఉపేంద్ర, సౌమ్య, నాగమణి ఇంకా బస్తీ జనాలు పల్లవిలో పాల్గొని సక్సెస్ చేశారు.





రైతు భరోసా నిధుల విడుదలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం.. మధిర సభ రద్దు. 2



అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం.. పవిత్ర గుహలో ప్రథమ పూజ.. ఈసారి హెలికాప్టర్లు బంద్ 2




ఇరుదేశాల మధ్య పలు రంగాల్లో 19 ఒప్పందాలు ఖరారు .. సీషెల్స్ పర్యటనలో మోదీ 2



చిట్టి తల్లిని చిదిమి చంపిన రాక్షసుడు.... సాక్ష్యాలు లేకున్నా ఉరిశిక్ష! 3

# ఓటర్ల ఒడబోతలో సొంతూరికే 'సై'.!




- "పట్నంల అడిగితే 'నై..నై'..!!
- 'సర్' దెబ్బకు పట్నం ఓటుకు దండం..
- అంబర్‌పేటల అడ్డంగా అరవై వేల ఓట్లకు 'కత్తెర'
- అక్కడో ఓటు.. ఇక్కడో ఓటు..ఎటూ తేల్చుకోలేక సగం మంది ఆగం!
- 'ఊర్ల ఓటుంటేనే ఇజ్జత్'.. !
- పట్నంల బతుకుడు.. పల్లెల ఓటు..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 29:**
అంబర్‌పేట నియోజకవర్గంల గిప్పుడు ఎక్కడ జూసినా ఓటర్ల ఒడబోత 'సర్' గురించే పంచాయితీ నడుస్తుంది. మన నియోజకవర్గంల మొత్తం 2 లక్షల 85 వేలకుపైగా ఓటర్లు ఉన్నారు.

గిందుల ఎక్కడెక్కడోళ్లనో వచ్చి ఇక్కడ ఇండ్లు కట్టుకొని, కిరాయిలకు ఉంటూ స్థిరపడ్డవాళ్లే వేలల్లో ఉన్నారు. కాకపోతే, కథ ఎక్కడ అడ్డం తిరిగిందంటే.. చానా మందికి సొంతూరుల ఒక ఓటు, ఇక్కడ హైదరాబాదుల ఒక ఓటు. గిన్నాళ్లు నడిచింది కానీ.. గిప్పుడు 'సర్' ప్రక్రియ మొదలయ్యేసరికి ఎక్కడో ఒక్కడనే ఓటు ఉంచుకోవాలె.. దాంతో మనోళ్లంతా పరేషాన్ల పడ్డారు.

### ఊర్ల ఓటుంటేనే 'ఇజ్జత్'... లేకుంటే పలకరించేటోడే ఉండడు!

మరి సిటీ ఓటు ఉంచుకుంటరా..? సొంతూరి ఓటును ఉంచుకుంటారా? అంటే.. చానా మంది 'సొంతూరికే సై' అంటుండ్లు.

ఎందుకంటే, గ్రామాల ఓటు ఉంటేనే ఊర్ల పలకరింపు ఉంటది, ఇజ్జత్ ఉంటది, ఏమన్నా భూమి పంచాయితీలున్నా నడుస్తయి. ఊర్ల ఓటు లేకపోతే పరాయివాళ్ల లెక్క జూస్తరనే భావన ఎక్కువైపోయింది. అందుకే "సిటీల ఓటు పోయినా పర్లేదు కానీ.. మా ఊరి ఓటు మాత్రం పోవద్దు" అని గట్టిగా ఫిక్స్ అవుతున్నారు.

అధికారులు వచ్చి ఇక్కడ వివరాలు అడుగుతుంటే.. చెప్పడానికి అస్సలు ఆసక్తి చూపించడంలేరు. అయితే కొన్నేండ్ల క్రితం వచ్చి ఇక్కడ సెటిల్ అయినోళ్లు మాత్రం ఇక్కడే ఓటర్‌గా ఉండేందుకు సై అంటున్నరు..

### 60 వేల ఓట్లు మాయమేనా?

గీ 'సర్' సర్వే పుణ్యమా అని డబుల్ ఓట్లున్న వాళ్ల గుట్టు రట్టవుతుంది. ఎటూ తేల్చుకోలేక సతమతమవుతున్న జనాల ముందే అధికారులు ఒకటే ఆప్షన్ పెడుతున్నారు. జనాలు కూడా గ్రామాల్లోనే ఓటు ఉంచేందుకు మొగ్గు చూపుతున్నారు.. అంబర్‌పేట నియోజకవర్గంలో ఏకంగా 60 వేలకు పైగా ఓటర్ల సంఖ్య తగ్గే అవకాశం కనిపిస్తోంది. యాడ జూసిన గిదే ముచ్చట నడుస్తుంది.. "తమ్ముడు నీ ఓటు ఎక్కడుంచుకున్నావ్?" అని ఒకరినొకరు అడుక్కుంటూ జనాలు చర్చల్లో మునిగిపోయారు. గీ లెక్కన జూస్తే అంబర్‌పేటల ఓట్ల జాతరకు సగం ఖాళీ అయ్యేటట్టే కనిపిస్తుంది!



# ఆగస్టు 18న హైదరాబాద్‌కు రాందాస్ అథవాలే..
# ఖైరతాబాద్‌లో భారీ బహిరంగ సభ!

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూన్ 29:**
రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలే ఆగస్టు 18న హైదరాబాద్‌కు వస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం, నమోదు నమోదును లక్ష్యంగా ఖైరతాబాద్‌లోని కొండా విశ్వ భవన్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. రాబోయే ఎన్నికల కార్యాచరణ, సామాజిక న్యాయంపై ఈ సభలో ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సభ ఏర్పాటు నేపథ్యంలో సోమవారం ఢిల్లీలో అథవాలే నివాసంలో కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో పార్టీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, తెలంగాణ నూతన ప్రధాన కార్యదర్శి మేడి సతీష్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన అథవాలే.. గ్రామస్థాయి నుంచి పార్టీని ప్రోత్సహించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అథవాలే ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధిష్టానంతో పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని, రాష్ట్ర రాజకీయ పరిస్థితులను బట్టి సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దమ్ముంటే లెక్కలతో రండ్రి..
## వరంగల్ గడ్డమీద కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు కిషన్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:**
తెలంగాణకు, వరంగల్‌కు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో ఇదే గడ్డమీద చర్చకు నేను రెడీ.. దమ్ముంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు లెక్కలు తేల్చడానికి రావాలి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టి సవాల్ విసిరారు. హనుమకొండలో జరిగిన బీజేపీ సభల ఆయన మాట్లాడారు. తాను ఢిల్లీ నుంచి నెరుగ పక్కా లెక్కలతో వచ్చానని, ఎవరి లాగానో అబద్ధపు ముచ్చట్లు చెప్పడం లేదని, లీడర్ల తాటాకు చప్పుళ్లకు తాము అస్సలు భయపడమని కొట్టొచ్చినట్టు చెప్పారు. వరంగల్ సిటీ డెవలప్‌మెంట్ కోసం కేంద్రం ఏమేం చేసిందో కిషన్ రెడ్డి సాబ్ లెక్కలు కూడా ఇప్పించిండ్రు..



వరంగల్ సిటీ చుట్టుపక్కల డెవలప్‌మెంట్ కోసం ఏకంగా రూ.17 వేల కోట్లు ఇచ్చాం. రాదనుకున్న రైల్ కోచ్ ఫ్యాక్టరీని తెచ్చి పెట్టింది మోదీ సర్కారే. వచ్చే ఏడు కచ్చితంగా వరంగల్ ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభం అవుతాయి. దేశమంతటా 7 మెగా టెక్స్ టైల్ పార్కులు ఇస్తే.. అందులో ఒకటి వరంగల్ గడ్డకే అందించింది. మన రామప్ప గుడికి యునెస్కో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత బీజేపీదే నని,

సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ పనులు కూడా గీ ఏడే మొదలవుతాయన్నారు. కడపటికి.. ఇక్కడ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు లేకపోయినా వరంగల్ మీద ప్రేమతో కేంద్ర ప్రభుత్వం ఇంత అభివృద్ధి చేసిందని కిషన్ రెడ్డి గర్వంగా చెప్పుకొచ్చింండ్రు.



# రీల్స్, షార్ట్‌లు చూసి ఆగం కావద్దు..
## పోరగాండ్లకు బీజేపీ బాస్ నితిన్ నబీన్ గట్టి క్లాస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 29:** తెలంగాణల డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి పరుగుల పెడుతుందని, వచ్చే ఎలక్షన్లల్ల ఇక్కడ బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ గట్టిగ చెప్పిండ్రు. ఘట్‌కేసర్ వీబీఐటీ క్యాంపస్‌ల బీజేపీ యువమోర్చా పెట్టిన 'వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్'కు ఆయన ముఖ్య అతిథిగా వచ్చి ముచ్చటించారు. ఓయూ, జేఎన్‌టీయూ, ఐఐటీ లాంటి పెద్ద కాలేజీల పోరగాండ్లు ఈ ముచ్చట్లకు హాజరైండ్రు. కేంద్రమంత్రి బండి సంజయ్, డీకే అరుణ, రామచందర్‌రావు లాంటి గట్టి లీడర్లు కూడా కూర్చుండ్రు. 2047 నాటికి భారత్‌ను ఎట్లా డెవలప్ చేయాలనే దానిపై పొద్దుట్నుంచి చర్చ సాగింది. పోరగాండ్ల ప్రశ్నలకు నితిన్ నన్ సమాధానాలు ఇస్తూ.. "రాజకీయాల్లోకి వచ్చేటోళ్లకు ఒక క్లారిటీ ఉండాలి. నేటి యువత రీల్స్, షార్ట్‌లు చూసి తొందరపడి ఏవేవో నిర్ణయాలు తీసుకుంటుండ్రు, అట్లా అస్సలు చేయకండి. జీవితం వంద మీటర్ల పరుగు పందెం కాదు, ఓపికతోనే దేనినైనా సాధించగలం" అని ముచ్చటగా చెప్పారు. సోషల్ మీడియా వచ్చాక హక్కుల మీద చైతన్యం పెరిగింది. బాధ్యత కూడా అంతే ముఖ్యం అని గుర్తుచేసిండ్రు. అంతకంటే ముందు కాలేజీల ఒక మొక్క నాటి నీళ్లు పోసిండ్రు.



# మధ్యప్రదేశ్‌ల మన పోరగాండ్ల ముచ్చటైన ఫైటింగ్..
## కిక్‌బాక్సింగ్‌ల తెలంగాణకు 27 మెడల్స్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 29:**
మధ్యప్రదేశ్‌ల సబ్-జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ పోటీలల్ల మన తెలంగాణ పిల్లలు అడ్డంగా ఇరగదీసిండ్రు. రింగుల దిగి పంచ్‌లు, కిక్కులతో సత్తా చాటి.. ఏకంగా 27 పతకాలు గెలిచి రాష్ట్రానికి గట్టి ఇజ్జత్ తెచ్చింండ్రు. ఇందులో 4 బంగారం (గోల్డ్), 4 వెండి (సిల్వర్), 19 రాగి (బ్రాంజ్) మెడల్స్ ఉన్నాయి. బంగారు కొండలు గొలుసుల మేఘాంశ్, సోయినిక, వరుణ్ సాయినీ, చాగల పవనిలు గోల్డ్ మెడల్స్ కొట్టగా.. చామర్తి హాసిని, మజ్జిగ మానస్వి వెండి మెడల్స్ గెలిచారు. తేజస్య, హారిక, పవిత్ర, యశశ్రీ, అర్షిత్‌తో పాటు మరికొందరు పోరగాండ్లు కాంస్య పతకాలు సాధించిండ్రు. ఈ సందర్భంగా 'శాట్స్' ఎండీ డాక్టర్ ఏ. సోని బాలాదేవి పిల్లలను పిలిపించి గట్టిగ అభినందించారు. "మున్ముందు ఇంటర్నేషనల్ లెవెల్‌ల కూడా ఇట్లే కొట్టాలి" అని వెన్నుతట్టింండ్రు. పిల్లలను ఇట్లా తయారుచేసిన కోచ్‌లను, పైసలు పెట్టి ప్రోత్సహించిన తల్లిదండ్రులను మెచ్చుకున్నారు. ఈ సంతోషిల కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ లీడర్లు రామాంజనేయులు, మహిపాల్, నర్సింగ్ రావు పాల్గొని మురిసిపోయింండ్రు.

# లిస్టుల పేరు లేదని జైలు భయం..
# బోరబండల కార్ డ్రైవర్ సచ్చిపోయిండు.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 29:**
బోరబండ భరత్‌నగర్‌లో ఘోరమైన విషాదం చోటుచేసుకుంది. కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లిస్టుల తన పేరు లేదని, తప్పుడు కాగితాలు ఉన్నాయని జైలుకు పంపుతారనే భయంతో షేక్ ముజీబుర్ రహ్మాన్ (51) అనే కార్ డ్రైవర్ ఉరేసుకొని సచ్చిపోయిండు. కుటుంబ సభ్యులు చెప్పిన దాని ప్రకారం.. ముజీబుర్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పాస్‌పోర్టుతో పాటు కొన్ని కాగితాల పేరు తప్పు పడితే.. వాటిని సరిచేసేందుకు ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు పెట్టిండు. ఈ నడుమ ఎస్ఐఆర్ లిస్టుల పేరు లేకపోవడంతో, తన కాగితాలు సరిపోవని ముజీబుర్ గట్టిగ భయపడ్డాడు. "నన్ను



జైలుకు పంపితే నా పిల్లలను ఎవరు చూసుకుంటారు?" అని భార్య ముందట నిత్యం ఏడ్చేవాడు. ఆమె ఎంత ధైర్యం చెప్పినా వినకుండా, ఇంటి బయట ఉన్న షెడ్డు ఇనుప రాడ్డుకు ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు బాడీని పోస్ట్‌మార్టంకు పంపి, కేసు నమోదు చేశారు.

నిజంగానే లిస్టుల పేరు లేకపోయిందా? లేక వేరే ఏదైనా పంచాయితీ ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బస్తీలకచ్చిన వర్షపు నీళ్లు.. హైడ్రాను పిలిపించి
# సమస్య చూపించిన మాజీ కార్పొరేటర్!

**ఇయ్యాల్టి న్యూస్, హిమాయత్ నగర్, జూన్ 29:** హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలోని విట్టల్‌వాడి వెంకట్‌స్వామి నగర్ బస్తీ జనాలు వర్షం పడితే చాలు నీళ్లు పోవడానికి దారి లేక తిప్పలు పడుతున్నాయి. కాలనీవాసులు ఈ పంచాయితీని హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లింండ్రు. దీనితో వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్.. సంబంధిత హైడ్రా ఇన్‌చార్జ్ గిరిని నేరుగ బస్తీకి పిలిపించింండ్రు. లీడర్లు, కాలనీ జనాలు అంతా కలిసి సారుకు గ్రౌండ్ లెవెల్‌ల ఉన్న సమస్యను కళ్లకు కట్టినట్టు చూపించింండ్రు. వర్షపు నీళ్ల లొల్లి లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారి



గట్టి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నయీమ్, మహేష్, తాజ్ ఖాన్, జైస్వాల్, రణధీర్, అభిషేక్ బస్తీ జనాలు పాల్గొనింండ్రు.

# కొత్త చదువుల సంబురం..
# పేద పిల్లలకు 'సహారా' అండ..
## స్కూల్ బ్యాగులు, బుక్కుల పంపిణీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 29:** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా 'సహారా' సంస్థ పేద పిల్లలకు స్కూల్ బ్యాగులు, బుక్కులు, పెన్నులు పంపిణీ చేసింది. అనాథ ఆడపిల్లలకు ప్రతి నెల తిండితో పాటు, ఒంటి శుభ్రత కోసం హైజీన్ కిట్లు ఇస్తూ.. ఏటేటా స్కూల్ తెరిచే



టైంకి ఇట్లాంటి సాయం అందించారు నిర్వాహకులు. ఈ మంచి కార్యక్రమంలో దాతలు శుభం, అనుప్రియతో పాటు వాలంటీర్ కోమల్ పాల్గొని పిల్లలకు సామాన్లు ఇచ్చింండ్రు. ఈ సందర్భంగా సహారా సంస్థ సెక్రటరీ ముచ్చటిస్తూ.. ఈ పిల్లల చదువుల కోసం పైసలు ఇచ్చి నిలిచిన దాతలు రమ్య, జ్యోతి, కరుణ, ఖ్యాతి, దీప్తిలకు గట్టిగ థ్యాంక్స్ చెప్పారు. కొత్త క్లాసులకు పోతున్న పిల్లలంతా బాగా చదివి పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించాలని దీవించారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# నిఫ్టీ 24,000 దిగువకు.. మార్కెట్లపై పశ్చిమాసియా ప్రభావం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల సోమవారం నష్టాలతో ముగిశాయి. పశ్చిమాసియాలో మళ్లీ తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. దీనికి తోడు ఆటో, ఐటీ, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా నష్టపోయాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 372.10 పాయింట్లు నష్టపోయి 76,728.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 109.75 పాయింట్లు క్షీణించి 23,946.25 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలతో ట్రేడర్లు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడారు. దీంతో దాదాపు అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి.సాంకేతిక నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 24,000 కీలక నిరోధంగా మారింది. దీనిని దాటితే 24,100-24,200 స్థాయిల్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక దిగువన 23,900 తక్షణ మద్దతుగా, 23,800 బలమైన మద్దతుగా పనిచేస్తుందని వారు తెలిపారు.







# రైతు భరోసా నిధుల విడుదలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..

### - మధిర సభ రద్దు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 29:**
తెలంగాణ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత తీపి కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని అన్నదాతలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధుల విడుదలకు అంతా సిద్ధమైంది. రేపు మంగళవారం సాయంత్రమే సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లోకి ఈ నిధులను జమ చేయనున్నారు. అయితే ఈ సదస్సు నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం చివరి నిమిషంలో ఒక కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి మంగళవారం ఖమ్మం జిల్లా మధిరలో భారీ ఎత్తున రైతు సభ నిర్వహించి.. అక్కడి నుంచే ఈ పథకం నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో సభ నిర్వహణకు వాతావరణం అనుకూలించలేదు. దీంతో రైతులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మధిర రైతు సభను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. మధిరలో బహిరంగ సభ రద్దయినప్పటికీ.. నిధుల విడుదలలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. అందుకే ఈ సదస్సును తక్షణమే హైదరాబాద్‌కు తరలించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా సమావేశం జరగనుంది. ఈ సదస్సులోనే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి నిధులను రైతుల అకౌంట్లలో జమ చేస్తారు.



# ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం..

### భారత్ తరఫున వెళ్లేది వీరే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:** ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఆయన స్థానంలో బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్, కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గెరిటా భారత ప్రతినిధులుగా పాల్గొననున్నారు.ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇటీవల ప్రధాని మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. అయితే ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటన ఇప్పటికే ఖరారు కావడంతో మోదీ హాజరు కాలేకపోతున్నారు. ఈ షెడ్యూల్ ముందుగానే ఖరారైందని అధికార వర్గాలు తెలిపాయి.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మరణించారు. తొలుత మార్చిలో అంత్యక్రియలు నిర్వహించాలని భావించారు. కానీ ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా వాటిని వాయిదా వేశారు. ఇప్పుడు జులైలో పలువురు దేశాధినేతలు, ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జులై 4న టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా సముదాయంలో ఖమేనీ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. చివరి అంత్యక్రియలు జులై 9న ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లోని ఇమామ్ రెజా దర్గా వద్ద జరగనున్నాయి.



# వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, .జూన్ 29:**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం ముంబైకి వెళ్లారు. కొంతకాలంగా ఆయనను ఇబ్బంది పెడుతున్న భుజం గాయానికి సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు.

గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది.



# హార్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం..

### టోల్ చెల్లించకుండా 12 నౌకలు ఇండియాకు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:** ప్రపంచాన్ని కుదిపేసిన ఇంధన సంక్షోభ సమయంలో పరిస్థితిని భారత్ సమర్థంగా ఎదుర్కొందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. హార్మూజ్ జలసంధిని దాదాపు నాలుగు నెలలు మూసివేసినా దేశంలో ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. టోల్ చెల్లించకుండానే 12కు పైగా ఎల్‌పీజీ నౌకలను హార్మూజ్ నుంచి తరలించామని వెల్లడించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని పురీ పేర్కొన్నారు. ముడిచమురు దిగుమతులను ఒక్క దేశానికే పరిమితం చేయకుండా పలు దేశాల నుంచి తెప్పించామని చెప్పారు. దీంతో దేశంలో వంటగ్యాస్, ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడలేదన్నారు.సంక్షోభ సమయంలో దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని కూడా భారీగా పెంచామని వివరించారు. ఇంతకుముందు వంటగ్యాస్ ఉత్పత్తి చేయని రిఫైనరీలను కొద్ది రోజుల్లోనే మార్పులు చేసి ఎల్‌పీజీ తయారీకి సిద్ధం చేశామని చెప్పారు. దీంతో రోజుకు 35 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తిని 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచగలిగామని తెలిపారు.వంటగ్యాస్ కొరత రాకుండా అల్జీరియా, జపాన్, కెనడా వంటి దేశాలతో కొత్త సరఫరా ఒప్పందాలు కుదుర్చుకున్నామని పురీ చెప్పారు. అమెరికా నుంచి అదనపు ఎల్‌పీజీ కార్గోలను కూడా తెప్పించామని వెల్లడించారు. దీంతో దేశీయ అవసరాలను పూర్తిగా తీర్చగలిగామని అన్నారు.

# మూడు నెలల్లో ఎన్నికలు రావొచ్చు.. డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, .జూన్ 29:** తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు.





# అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం..

### పవిత్ర గుహలో ప్రథమ పూజ.. ఈసారి హెలికాప్టర్లు బంద్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, .జూన్ 29:** ప్రతిష్ఠాత్మక అమర్‌నాథ్ జీ యాత్ర-2026 లాంఛనంగా ప్రారంభమైంది. ఇయ్యాల సోమవారం పవిత్ర గుహాలయంలో 'ప్రథమ పూజ'ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ కార్యక్రమంలో పాల్గొని, యాత్ర సన్నాహాలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మంచులింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "హర హర మహాదేవ్! శ్రీ అమర్‌నాథ్ జీ పవిత్ర గుహలో ప్రథమ పూజ నిర్వహించడం నిజంగా నా అదృష్టం. ఇది వార్షిక యాత్రకు లాంఛనమైన ప్రారంభం. బాబా బర్ఫానీ ఆశీస్సులతో ప్రజలందరూ శాంతి, శ్రేయస్సు, సంపూర్ణ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించాను" అని ఆయన పేర్కొన్నారు.

ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై, ఆగస్టు 28న శ్రావణ పౌర్ణమి, రక్షా బంధన్ పండుగలతో ముగుస్తుంది. మొత్తం 57 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగనుంది. యాత్రను సురక్షితంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మరోసారి మల్లికార్జున ఖర్గే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, .జూన్ 29:**
రాజ్యసభకు తిరిగి ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రతిపక్ష నేతగా మళ్లీ గుర్తింపు పొందారు. ఆయన పదవీకాలం ఈనెల 25తో ముగియనుండగా ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తిరిగి ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించారు. ఈనెల 26నుంచి ప్రతిపక్ష నేతగా ఆయన నియామకం అమల్లోకి వస్తుందని రాజ్యసభ సెక్రటరీ జనరల్ బులెటిన్ విడుదల చేశారు.అంతకుముందు రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్‌లో సోమవారం మల్లికార్జున ఖర్గే ప్రమాణం చేశారు. ఖర్గే చేత రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే తన చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ప్రతిపక్ష నాయకుడిగా తన సేవలను కొనసాగిస్తానని ఖర్గే అన్నారు. రాజ్యసభకు తన పునఃనియమించడాన్ని, ప్రతిపక్ష నాయకుడిగా తనను కొనసాగించడాన్ని అపారమైన గర్వకారణంగా అభివర్ణించారు. అటు అధికారులు, పార్టీ నాయకత్వం, రాజకీయ సహచరులు అందించిన మద్దతుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ట్రంప్ అవినీతిపరుడు

### వ్యక్తిగత ప్రతిష్ఠకే ప్రాధాన్యమిస్తారు'- బైడెన్ ఘాటు విమర్శలు


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?పై మాజీ ప్రెసిడెంట్ జో బైడెన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను పరాజితుడుగా అభివర్ణించిన బైడెన్, ఆయన ప్రభుత్వం బహిరంగ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. దేశ పరిపాలన కంటే వ్యక్తిగత ప్రతిష్ఠ, ఆర్భాటలకే ట్రంప్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.



మేరీల్యాండ్‌లో జరిగిన డెమొక్రాటిక్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ విదేశాంగ విధానాలపై జో బైడెన్ విమర్శలు చేశారు. వాషింగ్టన్ డీసీలో పలు నిర్మాణ, పునర్నిర్మాణ ప్రాజెక్టుల గురించి జో బైడన్ ప్రస్తావించారు. వైట్‌హౌస్ ఈస్ట్ వింగ్‌లో మార్పులు, కెన్నడీ సెంటర్‌కు తన పేరు పెట్టడం, విజయ తోరణం కోసం నిర్మాణ ప్రతిపాదనలు, లింకన్ మెమోరియల్ రిఫ్లెక్టింగ్ పూల్ పునరుద్ధరణ వంటి ప్రాజెక్టులను ఖండించారు. దేశ అవసరాల కంటే రాజధాని రూపురేఖలను తన అభిరుచికి అనుగుణంగా మార్చడంపైనే ట్రంప్ దృష్టి కేంద్రీకృతమైందని ఆరోపించారు. ఇక లింకన్ మెమోరియల్ రిఫ్లెక్టింగ్ పూల్?లో మౌలిక సదుపాయాల నిర్వహణ ట్రంప్ దుష్ప్రవర్తనకు ఒక చిహ్నంగా ఉందని పేర్కొన్నారు.

# ఇరుదేశాల మధ్య పలు రంగాల్లో 19 ఒప్పందాలు ఖరారు .. సీషెల్స్ పర్యటనలో మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, .జూన్ 29:** యూపీఐ, ఆరోగ్యం, వ్యవసాయం, షిప్పింగ్, అంతరిక్ష రంగం సహా 19 ఒప్పందాలపై భారత్, సీషెల్స్‌లు సంతకాలు చేశాయని ప్రధాని మోదీ వెల్లడించారు. వాతావరణం, గ్రీన్ హైడ్రోజన్, ఇంధనం, బ్లూ ఎకానమీ వంటి వినూత్న రంగాలలో భారత్, సీషెల్స్ పరస్పర సహకారాన్ని కొనసాగిస్తాయని తెలిపారు. సీషెల్స్ అభివృద్ధి ప్రాధాన్యతలకు మద్దతు ఇవ్వడానికి, ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత, శాశ్వత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ మేరకు సీషెల్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



"నేను షీషెల్స్‌లో పర్యటిస్తున్నా. ఈ టూర్ నుంచి దేశానికి మంచి ఫలితాలను తీసుకువస్తున్నాను. యూపీఐ, ఆరోగ్యం, వ్యవసాయం, షిప్పింగ్, అంతరిక్షం సహా పలు రంగాల్లోని 19 కీలక ఒప్పందాలపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. వీటిలో సీషెల్స్‌లో యూపీఐ అమలుకు సంబంధించిన ఒప్పందం, జన ఔషధిపై ఒప్పందం వంటివి ఉన్నాయి. వాతావరణ పరిరక్షణ, గ్రీన్ హైడ్రోజన్, ఇంధనం, బ్లూ ఎకానమీ వంటి వినూత్న రంగాలలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి" అని ప్రధాని మోదీ తెలిపారు.

# తమిళనాడులో కొనసాగుతున్న రాజీనామాల పర్వం.. మరో ఎమ్మెల్యే రాజీనామా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:** తమిళనాడు రాజకీయాల్లో ఎమ్మెల్యేల రాజీనామా పర్వం కంటిన్యూ అవుతోంది. రాష్ట్రంలో టీవీకే నేతృత్వంలో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఐదుగురు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు రాజీనామా చేయగా తాజాగా అదే బాటలో మరో ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేశారు. అదే పార్టీకి చెందిన కరూర్ ఎమ్మెల్యే, మాజీ రవాణా శాఖ మంత్రి ఎం.ఆర్. విజయ భాస్కర్ ఇవాళ రాజీనామా చేశారు. ఈ ఉదయం రాష్ట్ర సచివాలయంలో స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్‌ను కలిసిన విజయభాస్కర్.. తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఏఐఏ డీఎంకే అధినేత ఎడప్పాడి పళనిస్వామికి ఇబ్బందులుతప్పడం లేదు. రెండు నెలల క్రితం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏఐఏడిఎంకే నుంచి ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు వైదొలుగుతుండటం సంచలనంగా మారింది. తొలుత విజయ్ ప్రభుత్వంపై విశ్వాస తీర్మానంలో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల్లో ఏకంగా 25 మంది టీవీకేకు సపోర్టు చేయగా అందులోని వారు క్రమంగా తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన వారంతా అధికార టీవీకేలో చేరగా విజయ భాస్కర్ కూడా అదే బాటలో పయనిస్తారని పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది.



# రామమందిర విరాళాల కేసు..

### అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నో


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, .జూన్ 29:** అయోధ్యలోని రామాలయానికి వచ్చిన విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై తక్షణ విచారణ చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌ను వేసవి సెలవుల అనంతరం విచారణకు తీసుకుంటామని తెలిపింది. ఈ సందర్భంగా ఆకాశం కూలిపోదు కదా, ఇందులో అంత అత్యవసరం ఏముంది? అంటూ జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ శీల్ నాగుతో కూడిన ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యనించింది. రామాలయం కానుకల దుర్వినియోగం ఆరోపణలపై సీబీఐ, ఇతర ఏజెన్సీలతో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని న్యాయవాదులు అజయ్ కుమార్ రాయ్, దినేశ్ కుమార్ యాదవ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ పోలీసుల దర్యాప్తుపై తమకు నమ్మకం లేదన్నారు. ఈ వ్యవహారంలో ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ఆలయ ట్రస్టుకు అవసరమైన పర్యవేక్షణ, ఆడిట్, నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. అందువల్ల తక్షణమే విచారణ జరపాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. ఈ పిటిషన్‌పై జులై 12-17తేదీల మధ్య విచారణ చేపడ్తామని పేర్కొంది.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## అరుదైన రికార్డును సొంతం చేసుకున్న 'కుర్చీ మడత పెట్టి' సాంగ్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 29:** సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించిన చిత్రం 'గుంటూరు కారం'. ఈ సినిమాకు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఎస్.ఎస్. తమన్ సంగీతం అందించారు. ఈ చిత్రంలోని 'కుర్చీ మడతపెట్టి' పాట ఎలాంటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పాట విడుదలైన తర్వాత దీనిపై పలు వివాదాలు చెలరేగినా, వాటన్నింటినీ అధిగమించి ఈ సాంగ్ సెన్సేషన్ హిట్‌గా నిలిచింది. తాజాగా ఈ పాట మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. తెలుగులో అత్యంత వేగంగా 800 మిలియన్ వ్యూస్ సాధించిన పాటగా 'కుర్చీ మడతపెట్టి' కొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఈ పాట దూసుకెళ్తున్న వేగాన్ని చూస్తుంటే త్వరలోనే 1 బిలియన్ వ్యూస్ మైలురాయిని కూడా అందుకోవడం ఖాయమని మహేష్ అభిమానులతో పాటు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పాటలో మహేష్ బాబు, శ్రీలీల ఎనర్జిటిక్ డ్యాన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఎస్.ఎస్. తమన్ అందించిన మాస్ బీట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీకృష్ణ, సాహితి చాగంటి ఆలపించిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. మొత్తంగా విడుదలైన చాలా కాలం తర్వాత కూడా 'కుర్చీ మడతపెట్టి' పాట అదే క్రేజ్‌తో ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది.

## గోల్డెన్ గ్లోలో తళతళలాడుతున్న భామ




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 29:** బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ కలయికలో ఉన్న డిజైనర్ దుస్తుల్లో రకుల్ ప్రీత్ సింగ్ మెరిసిపోతోంది. ఈ రాయల్ లుక్‌లో ఆమె చరిష్మా అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. అత్యంత స్టైలిష్‌గా ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. రకుల్ గ్లామరస్ అందం నెటిజన్ల మనసు గెలుచుకుంటూ తెగ వైరల్ అవుతోంది.



## బికినీలో తెలుగు హీరోయిన్.. ఫిలిప్పీన్స్ బీచ్ లలో ఎంజాయ్ చేస్తూ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 29:** తెలుగు నటి రమ్య పసుపులేటి తాజాగా ఫిలిప్పీన్స్ కి వెకేషన్ కి వెళ్లగా అక్కడ బీచ్ లో బికినీలో ఎంజాయ్ చేస్తూ దిగిన పలు ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసారు.



## తడిసిన అందాలతో.. రాశీ సింగ్ ట్రీట్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 29:** హీరోయిన్ రాశీ సింగ్ తాజాగా చీరకట్టులో వర్షంలో తడిచిన అందాలతో ఫొటోలు షేర్ ట్రీట్ చేసింది.



### ఎద అందాలు ఫోకస్ చేస్తూ ...

## రెచ్చిపోయిన జాన్వీ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 29:** ట్రెండీ స్టైల్‌లోను, సంప్రదాయ దుస్తులలోను జాన్వీ కపూర్ అందాలు ఆరబోస్తూ యువతకు కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. ఏ డ్రెస్ వేసినా తనకు తానే సాటి అని నిరూపించుకుంటోంది. జాన్వీ అందాలకు ఆమె అభిమానులు మంత్రముగ్ధులవుతున్నారు.

## అక్కినేని వారసుడు కోసం ఘట్టమనేని వారసుడు త్యాగం..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 29:** ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఘట్టమనేని జయకృష్ణ 'శ్రీనివాస మంగాపురం'మూవీతో ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధం అయిన విషయం తెలిసిందే. 'మంగళవారం, ఆర్ఎక్స్ 100' వంటి బ్లాక్ బస్టర్స్ అందించిన అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైజయంతీ మూవీస్ సమర్పణలో




చందమామకథలు పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హీరోయిన్‌గా బాలీవుడ్ యంగ్ బ్యూటీ రాషా తడానీ టాలీవుడ్‌కు పరిచయం కాబోతుంది. ఇదిలా ఉంటే.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాను జులై 9న రాబోతున్నట్లు ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. తాజాగా వాయిదా పడినట్లు తెలుస్తుంది. అక్కినేని అఖిల్ 'లెనిన్'సినిమా జులై 10న రిలీజ్ కాబోతుండగా.. అక్కినేని వారసుడి కోసం ఘట్టమనేని వారసుడు త్యాగం చేసినట్లు టాక్. 'లెనిన్'కు పోటీగా 'శ్రీనివాస మంగాపురం' తీసుకురావడం ఎందుకని ఆలోచించిన మేకర్స్ ఈ చిత్రాన్ని వాయిదా వేసే ప్లాన్‌లో ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి గట్టి టాక్ వినిపిస్తుంది. అలాగే ఈ చిత్రాన్ని జులై 30న విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తుండగా.. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఇంకో పది నిమిషాల ఇల్లు చేరుకునేటోళ్లే..

### ఇంతలనే మృత్యువు.. కండ్ల ముందే కొడుకు ప్రాణం పోయే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:**
అప్పటిదాకా నవ్వుకుంటా, ముచ్చట్లు పెట్టుకుంటా వచ్చిన ఆ కుటుంబంలో ఒక్కసారిగా చీకటి ముసిరింది. ఇంకో పది నిమిషాలు ఆగితే ఇల్లు చేరుకునేటోళ్లే.. కానీ



అంతలోనే ఆగి ఉన్న లారీ వాళ్ల ఒక్కగానొక్క కొడుకు ప్రాణాలను బలితీసుకుంది. లారీని కారు వెనుక నుంచి గుద్దతో.. కండ్ల ముందే కొడుకు తల చిద్రమై విగతజీవిగా పడి ఉంటే, ఆ తల్లి 'లేరా సుశీల్..' అంటూ గుండెలు పగిలేలా రోదించిన తీరు అక్కడ ఉన్నోళ్లందరితో కన్నీళ్లు పెట్టించింది. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ సమీపంలో జరిగింది. హ్యాపీ ఫ్యామిలీ: మంచిర్యాల జిల్లా ఉండే నరెందుల కృష్ణమోహన్, పద్మ దంపతులు ఇద్దరూ గవర్నమెంట్ టీచర్లు. వీరి కొడుకు వెంకటసాయి సుశీల్ (18) ఇటీవలే ఇంటర్ పూర్తి చేశాడు. పెద్దపల్లి జిల్లాలో ఒక శుభకార్యానికి పోయి, సాయంత్రం కారులో ఇండ్లకి వస్తుండగా.. శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వీరి కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. కారు వేగంగా ఉండటంతో, లెఫ్ట్ సైడ్ సీట్లో కూర్చున్న సుశీల్ తల చిద్రమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వెనుక కూర్చున్న నానమ్మ ఉదయలక్ష్మికి గట్టి దెబ్బలు తగలగా, తల్లిదండ్రులకు స్వల్ప గాయాలయ్యాయి. కండ్ల ముందే కొడుకు శవమై పడి ఉండడంతో ఆ తల్లిదండ్రులు కడుపుకోతతో ఏడ్చిన ఏడుపు ఊరంతటినీ కలచివేసింది.

## చిట్టి తల్లిని చిదిమి చంపిన రాక్షసుడు....

### సాక్ష్యాలు లేకున్నా ఉరిశిక్ష!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:మహారాష్ట్ర నస్రాపూర్‌లో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, చంపేసిన నరరూప రాక్షసుడు భీమారావు కాంబ్లేకు కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. ఇదొక అత్యంత అరుదైన కేసు అని, ఇలాంటి పాపులకు ఉరిశిక్షే సరైనదని జడ్జి సంచలన తీర్పు ఇచ్చిండ్రు. నిందితుడు భీమరావు కాంబ్లే చిన్నారిని ఎత్తుకపోయి దారుణంగా అత్యాచారం చేసి చంపేసిండు. ఆ తర్వాత ఇదంతా ఏదో ప్రమాదంలో నమ్మడానికి మస్తు పైలాపచ్చి వేషాలు



వేసిండు. కానీ, డాక్టర్ల రిపోర్టులు వాని అబద్ధాలన్నిటినీ బట్టబయలు చేసింది.

ఈ కేసుల నిందితుడిని కండ్లారా చూసిన సాక్షులెవరూ లేరు. అయినా సరే, పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, మెడికల్ రిపోర్టులు, ముఖ్యంగా వాని డీఎన్ఏ వేదికలతో కోర్టు ముందు వాని పాపాన్ని నిరూపించిండ్రు. ఈ ఘోరంపై జనాలు ఆగ్రహంతో ఊగిపోవడంతో పూణే రూరల్ పోలీసులు ప్రత్యేక టీం పెట్టి రాత్రింబవళ్లు కష్టపడ్డారు. కేవలం 15 రోజుల్లోనే 1,200 పేజీల పటిష్టమైన ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించి, నిందితుడికి ఉరిశిక్ష పడేలా చేసిండ్రు.

## వార్నీ ఇదెక్కడి క్లబ్‌రా బాయ్..! ఏడుస్తమంటే రండ్రి..


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:** ఈ దునియాల నవ్వుడు ఎంత ముఖ్యమో.. ఏడువుడు కూడా అంతే ముఖ్యమని శాస్త్రవేత్తలు మొత్తుకుంటూండ్రు. కానీ, 'ఏడిస్తే లొల్లి అయితది, నలుగురు చూస్తే ఏమనుకుంటారో' అని ఈ కాలం జనాలు బాధనంతా గుండెల్లనే దాచుకుంటుండ్రు. ఆఫీస్ తిప్పలు, ఇంట్ల కష్టాలు, పైసల తండ్లాటలతోటి మనుషులు లోపలనే కుమిలిపోతుండ్రు. వాళ్ల కోసమే జపాన్, యూరప్ దేశాల్లో 'క్రై క్లబ్‌లు' (దీన్నే జపానీస్ భాషల రుయ్-కట్సు అంటరు, అంటే కన్నీళ్ల వేట అని అర్థం) నడుపుతున్నారు. ఇక్కడికి పోతే ఎవరు ఏమనుకుంటరనే రంది అస్సలే ఉండదు. ప్రశాంతంగా, లైట్లన్నీ బంద్ చేసి డిమ్‌గా పెడతారు. ఊరికే కూర్చుంటే ఏడుపొస్తదా? అందుకే గిక్కడ గుండెలు పిండేసే లఘు చిత్రాలు (షార్ట్ ఫిలిమ్స్), ఏడిపించే పాటలు, కండ్ల నిండా నీళ్లు తెప్పించే కథలు చెప్తారు. ఆ వీడియోలు



చూస్తూ ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు, ఒకరి మొఖం ఒకరు చూసుకోకుండా గొంతు విప్పి ఏడుస్తారు. శాస్త్రం ప్రకారం.. గట్టిగా ఏడిస్తే ఒంట్లో ఉన్న కార్టిసాల్ అనే స్ట్రెస్ (ఒత్తిడి) హార్మోన్లు కన్నీళ్లతోటి బయటకి కొట్టుకుపోతాయట. ఏడ్చినంక మెదడుల ఎండార్ఫిన్స్, ఆక్సిటోసిన్ లాంటి మంచి కెమికల్స్ రిలీజ్ అయి, మనసు మస్తు తేలికైనది. రాత్రిపూట నిద్రపట్టనోళ్లకు కూడా గిది అద్భుతంగా పనిచేస్తుందట. అందుకే.. ఏడుపొస్తే అస్సలు ఆపుకోవద్దు బాయ్!

## అయ్యో పాపం పసిబిడ్డ.. జలుబుకు మందడిగితే కండ్లల్ల సెలైన్ చుక్కలేసిండు.. డాక్టర్ పాపానికి చిన్నారి కండ్లు పోయే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 29:**
వైద్యో నారాయణో హరి అంటారు.. కానీ ఆ డాక్టర్ చేసిన చిన్న తప్పు ఒక పసి ప్రాణం జీవితంలో శాశ్వతంగా చీకటి నింపింది. జలుబు చేసి ఆసుపత్రికి తీసుకోకపోతే.. కండ్ల చూసి మందు వేయాల్సిన డాక్టర్, కండ్లల్ల ముక్కుల వేసే సెలైన్




డ్రాప్స్ వేసిండు. దీంతో ఆ 19 నెలల పసికందు కంటిచూపు శాశ్వతంగా పోయింది. వినడానికే గుండె తరుక్కుపోయే ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లా బండ సివిల్ ఆసుపత్రిలో జరిగింది. ఇంద్రజ్ విశ్వకర్మ అనే ఆయన తన 19 నెలల కొడుకు వినయ్‌కి జలుబు చేసి, కండ్లు ఎర్రబడటంతో బండారంలోని గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకపోయింది. అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ పిల్లాడిని చూసి కండ్లల్ల సెలైన్ నాసికా చుక్కలు (ముక్కుల వేసే మందు) వేసిండు. మందు వేసిన కొద్ది గంటల్లోనే పిల్లాడి పరిస్థితి కరాబైంది. కండ్లు వాచిపోవడంతో సాగర్ జిల్లా ఆసుపత్రికి, అక్కడి నుంచి పరిస్థితి ఘోరంగా ఉందని భోపాల్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఎయిమ్స్ ఆసుపత్రి పిల్లలను పరీక్షించిన డాక్టర్లు తల్లిదండ్రులకు కోలుకోలేని షాక్ ఇచ్చారు. తప్పుడు మందు వేయడం వల్లే పసిబిడ్డ రెండు కండ్ల చూపు శాశ్వతంగా పోయిందని తేల్చి చెప్పిండ్రు. కండ్ల ముందే ఆడుకోవాల్సిన కొడుకు జీవితం అంధకారమవడంతో ఆ తండ్రి బండ పోలీస్ స్టేషన్‌లో కన్నీళ్లతో ఫిర్యాదు చేశాడు. డాక్టర్ పేరు తెల్వకపోయినా చూస్తే గుర్తుపడతానని చెప్పిండు. ఈ ఘోరంపై చీఫ్ మెడికల్ ఆఫీసర్ విచారణకు ఒక ప్రత్యేక కమిటీని వేసిండ్రు. తప్పు చేసినోళ్లను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం ఏడుస్తూ వేడుకుంటున్నది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396